అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 202. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ మంగళవారం.29.04.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## 71 మందికి పద్మ పురస్కారాలు ప్రదానం

న్యూఢిల్లీ: అమృత్ తెలంగాణ: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం 71 మందికి 'పద్మ' పురస్కారాలను ప్రదానం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి ధన్‌కర్, ప్రధాని మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. తెలంగాణకు చెందిన ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ డీ నాగేశ్వర్ రెడ్డి 'పద్మవిభూషణ్' పురస్కారాన్ని స్వీకరించారు. నటుడు బాలకృష్ణ పద్మభూషణ్ స్వీకరించారు. సుజుకి మోటార్స్ మాజీ చీఫ్ ఒసము సుజుకి, గాయకుడు దివంగత పంకజ్ ఉధాస్, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి సుశీల్ కుమార్ మోదీల తరపున వారి బంధుమిత్రులు ఈ పురస్కారాలను అందుకున్నారు. బాలీవుడ్ నటుడు శేఖర్ కపూర్, క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్, హాకీ క్రీడాకారుడు పీఆర్ శ్రీజేశ్, వయొలిన్ విద్వాంసుడు లక్ష్మీనారాయణ సుబ్రహ్మణ్యం తదితరులు ద్రౌపది ముర్ము నుంచి పద్మ అవార్డులను స్వీకరించారు. మిగిలిన 69 మందికి త్వరలోనే మరో కార్యక్రమంలో ఈ పురస్కారాలను ప్రదానం చేస్తారు.

## ప్రజావ్యతిరేకతకు అద్దంపట్టిన సభ

మోర్తాడ్, ఏప్రిల్ 28 :అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకతకు బీఆర్ఎస్ రజతోత్సవ సభ అద్దంపట్టిందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సభ విజయవంతం కావడంపై కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోతున్నదని, అందుకే మంత్రులు, ఆ పార్టీ నేతలు అడ్డగోలుగా వాగుతున్నారని మండిపడ్డారు. సభకు లక్షలాదిగా జనం తరలిరావడం, కేసీఆరే మళ్లీ రావాలి.. అంటూ నినాదాలు చేస్తూ నిండు మనసుతో మద్దతు తెలిపారని పేర్కొన్నారు. దీనిని చూసి జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు ఆగమేఘాలపై సభ సక్సెస్ కాలేదని మీడియాతో మాట్లాడుతూ స్వీయ ఆనందం పొందుతున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ వాళ్లు కళ్లుండి వాస్తవాన్ని చూడలేకపోతున్నారని పేర్కొన్నారు. 17 నెలల పాలనలో కాంగ్రెస్ పార్టీపై, సీఎం రేవంత్‌రెడ్డిపై వచ్చిన వ్యతిరేకత.. సభకొచ్చిన లక్షలాది ప్రజల్లో స్పష్టంగా కనిపించిందని తెలిపారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని పోలీసులను ఇతర యంత్రాంగాన్ని వాడుకుని సభను అడ్డుకునే కుట్రలు చేయాలని చూశారని తెలిపారు.

# కాల్పులు విరమించి, శాంతి చర్చలకు జరపండి.. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ విజ్ఞప్తి

అమృత్ తెలంగాణ: సమయావధితో కూడిన కాల్పుల విరమణ ప్రకటించి, ఎలాంటి షరతులు లేకుండా శాంతి చర్చలు జరపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని భాకాపా మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ లేఖలో కోరారు. 2024 జనవరి నుంచి కేంద్ర, రాష్ట్ర పోలీసు, పారామిలిటరీ, కమాండో బలగాలు ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టు విప్లవోద్యమ ప్రాంతాల్లో వందలాది మంది మావోయిస్టులను, అమాయక ఆదివాసులను హత్య చేయడాన్ని ఖండిస్తూ దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా అనేక ప్రజాస్వామిక, విప్లవ ప్రజా సంఘాలు, పార్టీలు, సామాజిక సంస్థలు, కార్యకర్తలు, ప్రగతిశీల, ప్రజాస్వామిక, విప్లవ మేధావులు వందలాది మంది ఉద్యమిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేసి, కాల్పులు విరమించి ప్రభుత్వం, మావోయిస్టులు కలిసి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించాలని కోరారు. తమ పార్టీ కేంద్రకమిటీ ప్రభుత్వంతో శాంతి చర్చలకు సిద్ధమని, మార్చి 28వ తేదీన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశామని గుర్తుచేశారు. మా పీ.ఎల్.జీ.ఏ. బలగాల సాయుధ చర్యలను నిలిపివేయాలని తమ కామ్రేడ్స్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. శాంతి చర్చల కోసం తమ పార్టీ వైపు నుంచి ఇచ్చిన ప్రకటన, దండకారణ్యంలోని ఉత్తర్-పశ్చిమ్ సబ్ జోనల్ బ్యూరో వైపు నుంచి కామ్రేడ్ రూపేశ్ ఇచ్చిన రెండు ప్రకటనలతో కలిసి ఇప్పటికే మూడు పత్రికా ప్రకటనలు విడుదల అయ్యాయని తెలిపారు. జార?ండ్ రాష్ట్రంలో బొకారో హత్యాకాండలో మా కేంద్రకమిటీ సభ్యుడు వివేక్ తదితర కామ్రేడ్స్‌ను హత్య చేశారని అన్నారు. మిగతా మావోయిస్టులు లొంగిపోకపోతే ఇదే గతి పడుతుందని హెచ్చరికలు చేస్తున్నాయని అన్నారు. భారతదేశ రాజ్యాంగంలో రాసుకున్న మనిషికి జీవించే హక్కును కాలరాచి వేస్తున్నాయని మండిపడ్డారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికయ్యామయ్యామని చెప్పుకుంటూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించారు. ఆయుధాన్ని ఆయుధంతోనే ఎదుర్కొంటామని బహిరంగంగానే మాట్లాడుతున్నాయని తెలిపారు. ఛత్తీస్ గఢ్, తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో కర్రెగుట్టల ప్రాంతాన్ని దిగ్బందించి తెలంగాణ, ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర నుంచి 10 వేల మంది పోలీసు, పారామిలిటరీ, కమాండో బలగాలను మోహరించి 5 రోజుల నుంచి పెద్ద ఆపరేషన్ సాగిస్తూ మా



కామ్రేడ్స్ ను ఆరుగురిని హత్య చేయడమే కాకుండా పార్టీ నాయకత్వాన్ని హత్య చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని వాపోయారు. ఒకవైపు ప్రభుత్వం, మా పార్టీ ఎలాంటి షరతులు లేకుండా చర్చలకు ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో ఈ విధంగా విప్లవకారులపై, ఆదివాసులపై హత్యాకాండలు సాగిస్తే శాంతి చర్చల కోసం కొనసాగుతున్న ప్రక్రియకు ఏమాత్రం అర్థం లేకుండా పోతుందని అన్నారు. శాంతి చర్చలకు అనుకూల వాతావరణాన్ని కల్పించడం కోసం ఈ హత్యాకాండలను ఆపాల్సిందిగా, దేశవ్యాప్తంగా ఛత్తీస్ గఢ్, ఝార?ండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో సమయావధితో కూడిన కాల్పుల విరమణను ప్రకటించాల్సిందిగా మా పార్టీ కేంద్రకమిటీ మరోసారి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. శాంతి చర్చల కోసం, సమస్య పరిష్కారం కోసం తమ న్యాయమైన ఈ డిమాండ్‌కు మద్దతు ప్రకటించాలని.. శాంతి చర్చలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించాలని.. దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా యావత్తు ప్రజాస్వామికవాదులను, శాంతికాములను, పీడిత ప్రజలను, పీడిత సెక్షన్లను, పీడిత జాతులను కోరారు.

# చిక్కినట్టే చిక్కి.. తప్పించుకున్న పహల్గాం ఉగ్రవాదులు

పహల్గాం :అమృత్ తెలంగాణ: జమ్ము కశ్మీరులోని పహల్గాంలో 26 మంది పర్యాటకులను బలిగొన్న ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట కొనసాగుతోంది. గడచిన ఐదు రోజులలో కనీసం నాలుగుసార్లు ఉగ్రవాదుల ఆచూకీని భద్రతా దళాలు గుర్తించాయి. ఒక సందర్భంలో భద్రతా దళాలకు, ఉగ్రవాదులకు మధ్య కాల్పుల పోరు కూడా సాగినట్లు విశ్వసనీయంగా తెలిసింది. స్థానికులు, నిఘా వర్గాలు, గాలింపు చర్యల ద్వారా ఉగ్రవాదుల కదలికలకు సంబంధించిన సమాచారం లభించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. కనిపించినట్లే కనిపించి ఉగ్రవాదులు అడవుల్లో మాయమవుతున్నారని, దట్టమైన అడవులు కావడంతో ఉగ్రవాదుల ఆచూకీ లభించినా వారిని వేటాడడం కష్టతరంగా మారిందని చెప్పాయి.

భద్రతా దళాలపై కాల్పులు జరిపి..

పహల్గాం దాడిలో పాల్గొన్న ఇద్దరు పాకిస్థానీయులతో సహా నలుగురు ఉగ్రవాదుల కోసం సైన్యం, కేంద్ర సాయుధ పోలీసులు, జమ్ము కశ్మీరు పోలీసులు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టారు. మొదటిసారి అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గాం తెహసిల్ హపత్ నార్ గ్రామ సమీపంలో ఉగ్రవాదులు



కనిపించారు. దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో వారు భద్రతా సిబ్బంది చేతికి చిక్కకుండా తప్పించుకు పారిపోయారు. రెండవసారి కుల్గాం వద్ద అడవుల్లో కనిపించిన ఉగ్రవాదులు భద్రతా దళాలపై కాల్పులు జరిపి అడవిలోకి పారిపోయారు. ఈ నలుగురు ఉగ్రవాదులు మరోసారి కోకర్‌నాగ్ వద్ద కంటపడ్డారు. అయితే భద్రతా దళాల రాకను పసిగట్టి వారు అడవిలోకి పారిపోయారు. ప్రస్తుతం ఉగ్రవాదులు ఆ పరిసర ప్రాంతంలోనే ఉన్నట్లు భద్రతా సిబ్బంది అనుమానిస్తున్నారు.

ఉగ్రవాదులకు ట్రైనింగ్ వీసా!

కశ్మీర్‌లో కల్లోలం సృష్టించేందుకు పాక్ తన వ్యూహాన్ని మార్చిందని, శిక్షణ పొందిన ఉగ్రవాదులకు 'ట్రైనింగ్ వీసా' అందజేస్తున్నట్టు భారత నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎల్‌వోసీ వద్ద భద్రతా బలగాలకు దొరకకుండా ఉండేందుకు చట్టబద్ధమైన పత్రాలను (ట్రైనింగ్ వీసా) అందజేస్తున్నట్టు తెలిసింది. పహల్గాం ఉగ్రదాడిలో ప్రధాన నిందితుడు ఆదిల్ అహ్మద్ థోకర్ 2018లో పాక్‌కు వెళ్లి, ఉగ్రవాద గ్రూపుల్లో చేరినట్టు వార్తా కథనాలు పేర్కొన్నాయి. తిరిగి కొంతమంది ఉగ్రవాదులతో అతడు 2024లో భారత్‌కు చేరుకున్నాడట. ఇలా 'ట్రైనింగ్ వీసా'లతో 300 మందికిపైగా జమ్ముకశ్మీర్ యువకులు పాక్‌లోకి ప్రవేశించారని, ఇందులో కనీసం 40 మంది విదేశీ ఉగ్రవాదులకు హ్యాండ్లర్లుగా మారారని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి.

# మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్‌గా శాంతికుమారి

అమృత్ తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్న శాంతికుమారి ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. ఆమె స్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారి అయిన కే రామకృష్ణారావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలోనే పదవి విరమణ చేయబోతున్న ప్రస్తుత సీఎస్ శాంతికుమారిని ప్రభుత్వం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్‌గా నియమించింది. ఈ మేరకు సోమవారం జీవోను జారీ చేసింది. సీఎస్‌గా పదవీ విరమణ చేసిన అనంతరం ఆమె ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ వైస్‌చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. అదే సమయంలో ఆమె ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ డైరెక్టర్ జనరల్ గా సైతం అదనపు బాధ్యతలు నిర్వర్తించనున్నారు. శాంతికుమారి 1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. 2023 జనవరిలో అప్పటి ప్రభుత్వం ఆమెను సీఎస్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె తెలంగాణ తొలి మహిళా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రికార్డులకెక్కారు. శాంతి కుమారి మెరైన్ బయాలజీలో పోస్ట్ గ్రాడ్యుయేట్, యునైటెడ్ స్టేట్స్‌లో ఎంబీఏ డిగ్రీ పూర్తి చేశారు. మూడు దశాబ్దాలుగా ఐఏఎస్‌గా పేదరిక నిర్మూలన, సమ్మిళిత అభివృద్ధి, విద్య, వైద్య ఆరోగ్య రంగాలు, సిల్ డెవలప్‌మెంట్, అటవీశాఖల్లో వివిధ హెూదాల్లో సేవలందించారు. మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో జాయింట్ కలెక్టర్‌గా, మెదక్ కలెక్టర్‌గా, ఇంధన శాఖ, సాంఘిక సంక్షేమశాఖల్లో డిప్యూటీ సెక్రటరీగా, డైరెక్టర్‌గా, సర్వే సెటిల్మెంట్ విభాగంలో ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా, గ్రామీణాభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖల్లో కమిషనర్‌గా, జాయింట్ సెక్రటరీగా, సెర్ప్ అదనపు సీఈవోగా పనిచేశారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత 2015 మే నుంచి 2018 మార్చి వరకు సీఎంవోలో ముఖ్య కార్యదర్శిగా



సేవలందించారు. టీఎస్‌ఐపాస్ అమలులో కీలకపాత్ర పోషించారు. 'ఇండస్ట్రీ చేజింగ్ సెల్'కు స్పెషల్ సెక్రటరీగా పనిచేశారు. వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు ముఖ్యకార్యదర్శిగా విధులు నిర్వహించారు. సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించే ముందు అటవీశాఖలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. 2013 ఆగస్టు నుంచి 2015 మే వరకు దాదాపు రెండేండ్లపాటు ఐక్యరాజ్యసమితి కార్యక్రమంలో భాగస్వామి అయ్యారు. 1990 ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు అరుణాచల్ ప్రదేశ్‌లోని ఛాంగ్లాంగ్ జిల్లా కలెక్టర్‌గా విధులు సైతం నిర్వర్తించారు.

# లక్షలాదిగా.. స్వచ్ఛందంగా..

సికింద్రాబాద్: ఏప్రిల్ 28 అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు తిరిగి కోరుకుంటున్నారని, ఆదివారం ఎల్కతుర్తిలో జరిగిన రజతోత్సవ సభకు లక్షలాదిగా ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడమే ఇందుకు నిదర్శనమని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఊహించిన దాని కంటే గొప్పగా బీఆర్ఎస్ పార్టీ సభ జరిగిందన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.


తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా వరంగల్ ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్కరికీ కుత్బుల్లాపూర్



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సోమవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి వేలాది సంఖ్యలో తరలివచ్చి సభను ఘన విజయం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రజలందరికీ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. సభ విజయవంతానికి కృషి చేసిన నియోజకవర్గ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# బంకర్లలోకి ఉగ్రవాదుల తరలింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 :అమృత్ తెలంగాణ: పహల్గాం ఉగ్రదాడికి సమాధానంగా భారత్ నుంచి ప్రతీకార దాడులు జరుగుతాయన్న భయంతో పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీరు (పీవోకే) వ్యాప్తంగా ఉన్న అనేక ఉగ్రవాద స్థావరాలను ఖాళీ చేయిస్తూ వారిని సైనిక శిబిరాలలోకి, బంకర్లలోకి పాక్ ప్రభుత్వం తరలిస్తున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. భారత భద్రతా సంస్థలు అనేక ఉగ్రవాద స్థావరాలను గుర్తించడంతో పాక్ వెంటనే వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించడం మొదలు పెట్టినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. పీవోకే వ్యాప్తంగా సర్దీ, దూద్‌నియల్, అత్మూగం, జురా, లిపా, బచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కోట్లి, ఖైరట్టా, మంధర్, నికాయిల్, చమన్‌కోట్, జన్‌కోటే తదితర ప్రదేశాలలో ఉన్న స్థావరాలలో తలదాచుకున్న ఉగ్రవాదులను సైనిక శిబిరాలలోకి, బంకర్లలోకి బదిలీ చేస్తున్నట్లు తెలుస్తోంది.



# బాధితులకు అండగా జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ విజయ రహత్కార్

హైదరాబాద్ ఏప్రిల్ 28 అమృత్ తెలంగాణ: గృహ హింస, లైంగిక, లైంగిక వేధింపులు, సైబర్ క్రైమ్ బాధిత మహిళలకు జాతీయ మహిళా కమిషన్ అండగా నిలుస్తుందని చైర్‌పర్సన్ విజయ రహత్కర్ అన్నారు. సోమవారం బేగంపేటలోని టూరిజం ప్లాజా సమగం హాల్ లో ఏర్పాటు చేసిన మహిళా జన్ సున్వాయి( బహిరంగ విచారణ)లో ఆమె పాల్గొని కేసులు పరిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ లో కమిషన్ మొదటగా ఏర్పాటు చేసి మహిళా బాధితుల నుంచి 60 దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. మహిళలు పడుతున్న బాధలు, కష్టాలు, సమస్యలను సత్వరం పరిష్కరించడానికి కమిషన్ నేరుగా బాధితుల వద్దకే వస్తుందన్నారు. గృహహింస కేసులు, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ వేధింపులు, చైల్డ్



కస్టడీ కేసులు, లైంగిక వేధింపులు, లైంగికదాడులతో పాటు ఇతర కేసులు కూడా కమిషన్ దృష్టికి వచ్చాయని చెప్పారు. హైదరాబాద్ పరిధి లో 2022 నుంచి 2024 దాకా ఉన్న కేసుల్లో సత్వరమే 30 కేసులను పరిష్కరించి బాధితులకు న్యాయం చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శారద నేరెళ్ల, మహిళా సంక్షేమ శాఖ సంచాలకులు క్రాంతి వెస్లీ, అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ క్రైమ్స్ విశ్వ ప్రసాద్, అదనపు కలెక్టర్ ముకుందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సభను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకుల ఆరోపణలు

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 28 :అమృత్ తెలంగాణ: వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేసిన అన్ని వర్గాల ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు మాజీ ఎంపీ, బీఆర్ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్, రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. సభలో పార్టీ అధినేత కేసీఆర్ ప్రజలకు అనేక విషయాలపై తన సందేశం వినిపించారని, కాంగ్రెస్ పార్టీ అరాచక పాలనను, ఫెయిల్యూర్ కండ్లకు కట్టినట్లు వివరించారని అన్నారు. పోలీసు అధికారులు బీఆర్ఎస్ కార్యకర్తలపై పెడుతున్న తప్పుడు కేసులను ఎదుర్కొనేందుకు తాను లీగల్ సెల్‌కు అండగా ఉంటానని భరోసా ఇచ్చారని చెప్పారు. తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని స్పష్టం చేశారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సభకు హాజరైన ప్రజలు, కేసీఆర్ మాట్లాడిన మాటలను చూసి బెంబేలెత్తిన కాంగ్రెస్ నాయకులు లేని పోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తప్పుడు మాటలు, అబద్ధాల్లో కాంగ్రెస్ నాయకులు ఆరితేరారని ప్రజలు గ్రహించారని, ఇకనైనా మారి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్వచ్ఛందంగా లక్షలాదిగా ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేసి దేశంలోనే చరిత్ర సృష్టించారని, బీఆర్ఎస్ రజతోత్సవ



సభకు వాతావరణం కూడా సహకరించిందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడైనా ప్రజల కోసమే పని చేస్తుందని, కేసీఆర్ నాయకత్వంలో ముందుకు సాగుతుందని చెప్పారు.

# మూగ జీవాలకు రక్షణేదీ..!

సిటీబ్యూరో, ఏప్రిల్ 28 అమృత్ తెలంగాణ: నగర శివారుల్లో మూగ జీవాలకు రక్షణ కరువైంది. శివారులో ఉండే గొర్రె కాపర్లకు దొంగల భయం రోజురోజుకు పెరుగుతుంది. కోహెడ గ్రామ శివారులో సోమవారం తెల్లవారుజామున దొంగల బీభత్సం గొర్ల కాపరులలో మరింత భయాన్ని నింపింది. ఇల్లు వదిలి రాత్రి సమయంలో గొర్రెలు, మేకల మందల వద్ద కాపలా కాసే వారు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. పశువుల దొంగలపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతో దొంగల ముఠాలు చెలరేగిపోతున్నాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల బయట రాచకొండ, సైబరాబాద్ కమిషనర్ల పరిధిలో ఈ దొంగతనాలు తరచుగా జరుగుతున్నాయి. కోహెడ వద్ద చోటుచేసుకున్న ఘటనలో బాధితుడైన గొర్రెల యజమాని కొడుకు వృత్తిరీత్యా కానిస్టేబుల్ అయినా దొంగలు ఏమాత్రం భయపడకుండా దాడి చేసి గొర్రెలను మేకలను ఎత్తుకెళ్లారు. చేవెళ్ల, పటాన్‌చెరు, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల్లో గొర్రెలు మేకల మందల పై దొంగల ముఠాలు ఎప్పుడు కన్నేసి ఉంచుతాయంటూ చెబుతున్నారు. ఈ ముఠాలను పట్టుకోవాలని బాధితులు కోరుతున్నారు. సీసీ కెమెరాలతో పరిశీలన ..కోహెడలో చోటుచేసుకున్న ఘటన ను రాచకొండ పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు.

# నాయబ్ అమీర్ అమరతే మిల్లతే ఇస్లామియా కు సన్మానం



నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఏప్రిల్ 28 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలోని హాఫీజ్ లయీఖ్ ఖాన్ కు మస్జిద్ పెద్దలు గ్రామ పెద్దలు తదితరులు సామాజిక కార్యకర్తలు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ నిరుపేదలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఆఫీస్ లైఫ్ ఖాన్ చేస్తున్న కృషి అమోఘమని తెలిపారు ఈ కార్యక్రమంలో జమీల్ షా ఖారి అబ్దుల్ హఫీజ్ మౌలానా సాదుల్లా మొహమ్మద్ మజర్ అబ్బా ఖైసర్ ముఫ్తీ జీషాన్ సయ్యద్ కలీం సామాజిక కార్యకర్త తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ కు ఘన స్వాగతం పలికిన బోరంచు : శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ పట్టణంలోని హొటల్ సాయి పంచవతి లో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా విచ్చేసిన పీసీసీ పరిశీలకులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి .

# హిందీ సాహితీ ప్రేమికుల కోసం హిందీ భవన్ కేటాయించండి.

## ఎమ్మెల్యే పాయల్ శంకర్ ని కోరిన హిందీ భాష సేవా సమితి సభ్యులు



ఎమ్మెల్యే పాయల్ వినతి పత్రం అందజేత దృశ్యం

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లాలో గత 25 సంవత్సరాలుగా హిందీ భాషా సాహితీ కార్యక్రమాలు, హిందీ దినోత్సవాలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్న హిందీ భాష సేవా సమితి కోసం ఒక భవనాన్ని కేటాయించాలని హిందీ భాషా సేవా సమితి సభ్యులు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి సోమవారం విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 14న జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన హిందీ దినోత్సవ కార్యక్రమానికి ఆదిలాబాద్ ఎం.పీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ లు ముఖ్య అతిథులుగా హాజరుకాగా హిందీ భాష సేవా సమితి కొరకు జిల్లా కేంద్రంలో ఒక భవనాన్ని కేటాయించాలని సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పేట్కులే అభ్యర్థించగా తప్పకుండా జిల్లా కలెక్టర్ తో మాట్లాడి "హిందీ భవన్" కోసం ఒక భవనాన్ని కేటాయించడానికి కృషి చేస్తానని ఇచ్చిన హామీని పురస్కరించుకొని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కలవగా వెంటనే తన లెటర్ ప్యాడ్ పై జిల్లా కలెక్టర్ హిందీ భాష సేవాసమితికి మరియు హిందీ భాష ప్రేమికుల కోసం హిందీ భవనాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్ కి సిఫార్సులేటర్ని రాసి ఇవ్వడం జరిగింది. కాగా బుధవారం 30 వ తేదీన ఉదయం జిల్లా కలెక్టర్ ని కలిసి సేవాసమితి సభ్యులు వినతి పత్రాన్ని అందించనున్నట్లు హిందీ భాషా సేవా సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుకుమార్ పెట్కులే, దత్తాత్రేయ ద్రోణాలే కార్యవర్గ సభ్యులు పి.మహేష్, ఏ. చంద్రశేఖర్, జావేద్ అలీ, భాస్కర్ ప్రధాన్, రాగి సాంబన్న తదితరులు తెలిపారు.

# 2024 ఐఎఎస్ బ్యాచ్ ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా జిల్లా పాలనాధికారి రాజర్షి షా ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కను అందించారు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ 2024 ఐఎఎస్ బ్యాచ్ ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా సోమవారం క్యాంప్ కార్యాలయం లో జిల్లా పాలనాధికారి రాజర్షి షా ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కను అందించారు

# కొత్తగా నియమితులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



నూతన తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలిసిన శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ కొత్తగా నియమితులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఆదిలాబాద్ కలెక్టర్ గా పనిచేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. వరదల సమయంలో ద్విచక్రవాహనంపై తిరిగి జిల్లా ప్రజల్లో ఎంతో ధైర్యం నింపారని ఎమ్మెల్యే పాత రోజులను గుర్తు చేశారు. తాను సర్పంచ్ గా ఉన్నపుడు కలెక్టర్ గా పనిచేసిన రామకృష్ణరావు సేవలను కొనియాడారు. జిల్లాలో పనిచేసిన వ్యక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావడం ఎంతో గర్వంగా ఉందని చెప్పారు వీరితోపాటు ముస్తాపూర్ అశోక్ ఉన్నారు

# రూరల్ యాపల్ గూడ లో భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం రైతులకు చట్టం రైతుల సమస్యల పరిష్కారానికి రూపొందించిన భూ భారతి చట్టం పై సదస్సులో రైతులు అవగాహన చేసుకొని గ్రామాల్లోని ప్రజలకు క్లుప్తంగా అర్థమయ్యేలా సమావేశాలు ఏర్పాటు చేసుకొని అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం-2025 లో పొందుపరిచిన అంశాలు, హక్కులపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని సోమవారం జిల్లాలోని రూరల్ యాపల్ గూడ లో ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి జయ జయ హే గీతం తో కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు ఈ సందర్భంగా రైతులు అరిగేల కిష్టయ్య, , మామిడ్ల భూమయ్య, అనుముల సాగర్, బండి దత్తాత్రేయ , తదితరులు యాపల్ గూడ లో ఉన్న సమస్యలు పార్ట్ బి, సాదా బైనామా తదితర సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు. ఈ సందర్భంగా వారి సమస్యలకు భూ భారతి చట్టం లో పరిష్కారించుకోవచ్చని తెలిపారు కలెక్టర్ మాట్లాడుతూ ఎప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి రోజున భూ భారతి చట్టం ను అమలు చేయడం జరిగిందనీ అన్నారు. రైతులకు భూమి ఎంతో ముఖ్యమని, రైతు కుటుంబం భూమిపై ఆధారపడి జీవిస్తుందని, ఈ క్రమంలో రైతులకు ఎలాంటి భూ సమస్యలు లేకుండా భూభారతి చట్టం ద్వారా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టంలో అటవీ, రెవెన్యూ సరిహద్దు సమస్యలను జాయింట్ సర్వే నిర్వహించి పరిష్కరించడం జరుగుతుందని, రికార్డులను తప్పులు ఉంటే సరి చేయడానికి అవకాశం ఉందని, ముఖ్యంగా భూభారతిలో అప్పీలు వ్యవస్థ చాలా కీలకమని తెలిపారు. తహసిల్దార్ జారీ చేసిన ఉత్తర్వులపై రైతుకు న్యాయం జరగకపోతే సంభందిత అధికారులకు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. వారసత్వ భూమి మార్పిడిలోవారసత్వ భూముల విరాసత్ సమయంలో సంబంధిత కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ వ్యవస్థ ఉందని, గత ధరణి చట్టంలో ఈ అవకాశాలు లేకపోవడం వల్ల అనేక వివాదాలు తలెత్తాయని అన్నారు. జూన్ 2వ తేదీ తర్వాత ప్రతి గ్రామానికి గ్రామ పాలన అధికారులు వస్తారని, ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టం అమలు ద్వారా గ్రామాలలో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని తెలిపారు. ఈ చట్టం రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చట్టాలను అధ్యయనం చేసి, , ఈ చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అయిందని తెలిపారు. పార్ట్ బి లో పెండింగ్ లోని భూమికి పరిష్కారం జరుగుతుందని, ధరణి పోర్టల్ లో ఎటువంటి వాటికి అవకాశం లేదని, అందుకే రైతుల సంక్షేమం దిశగా భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఏదో వినోద్ కుమార్, తహసీల్దార్, ఎంపిడిఓ, రైతులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం గతంలో కాంగ్రెస్ జెండా మోసిన ప్రాధాన్యత



కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఆదిలాబాద్ పట్టణంలోని తరంగిణి ఫంక్షన్ హాల్ లో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. పీసీసీ పరిశీలకులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ అబ్జార్వరులుగా వారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లాలోని రాజకీయ అంశాలపై చర్చించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, జిల్లా, మండల, బ్లాక్, గ్రామ స్థాయి పోస్టుల భర్తీపై పలు విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా అబ్జార్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పార్టీ పెద్దల సూచనల మేరకు 2017 ముందు నుండి పార్టీలో ఉన్నవారికె పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు , రానున్న స్థానిక సంస్థల్లో అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ముందునుండి పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న వారికే అవకాశాలు వరిస్తాయన్నారు. కార్యక్రమంలో డిసిసిబి అధ్యక్షులు అడ్డి భోజారెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యులు సోయం బాపురావు, ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్, ఆదిలాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, తలమడుగు మాజీ జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు నరేష్ జాధవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు గుడిపెల్లి నగేష్, మండల అధ్యక్షులు, స్పోక్స్ పర్సన్ పాసుల చంటి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సెంట్రల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మాజీ ఎంపీ సోయం బాబురావు శుభాకాంక్షలు తెలియజేసిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



మాజీ ఎంపీ సోయం బాబురావు జన్మదిన సందర్భంగా సన్మానిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి దృశ్యం

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ సోయం బాపురావు జన్మదినం సందర్భంగా హొటల్ సాయి పంచవటి లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి .. ఈ కార్యక్రమంలో మావల మండల్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు,మాజీ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, CO – ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తడ్సేనా వెంకట్ రెడ్డి, సము, ఆఫ్సర్ ఖాన్, రెడ్ల రాజన్న, విజయ్, వెంకటేష్, ఫెరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు



మాజీ ఎంపీ సోయం బాబురావు కు స్వీట్ తినిపిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

# దహిగూడ పంప్ హౌస్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా



వాటర్ ట్యాంక్ పరిశీలిస్తున్న జిల్లా పాలనాధికారి



మోటర్ ను పరిశీలిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మిషన్ భగీరథ పథకం ద్వారా సరఫరా చేసే త్రాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సూచించారు. సోమవారం ఫిప్పల్ దరి గ్రామ పంచాయితీ పరిధిలోని దహిగూడ పంప్ హౌస్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి మిషన్ భగీరథ నీరు అన్ని గ్రామాలకు సరఫరా అవుతున్నాయా, మోటార్లు సరిగా పనిచేస్తున్నాయా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా దహిగూడ పంప్ హౌస్ నుండి హత్తి గుట్ట, తిప్ప, లోహారా, ఖండాల , ఖానాపూర్, చిచ్ ధరీ , అల్లికోరి గ్రామాలకు నీటి సరఫరా జరుగుతున్నదని, వేసవి దృష్ట్యా మిషన్ భగీరథ నీరు సరఫరా కాకపోతే ప్రత్యామ్నాయంగా రెండు బోర్ వెల్స్ మంజూరు చేస్తే మిషన్ భగీరథ నీళ్లు రానప్పుడు ప్రత్యామ్నాయం గా నీటి ఇబ్బంది ఉ ఒడదని ఎంపిడిఓ Aee RWS కలెక్టర్ కు విన్నవించారు. పంచాయితీ ద్వారా గ్రామాల్లో ట్రాక్టర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరుగుతున్నదని అన్నారు. యశ్వంత్ గూడ, రాజుగూడ, లోహారా బోర్ వెల్ ఏర్పాటు చేయుటకు మంజూరు చేయాలని తెలపగా జిల్లా కలెక్టర్ మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం పంప్ హౌస్ లో ఏర్పాటు చేసిన రిజిష్టర్ లో వాటర్ కు సంబంధించిన వివరాల నమోదును పరిశీలించారు. కలెక్టర్ వెంట ఎంపిడిఓ నాగేశ్వర్ రావు, మిషన్ భగీరథ AE rws ఆదిత్య, ఖండాల పంచాయితి సెక్రటరీ అనిల్, తదితరులు ఉన్నారు.

# బిర్జును పరిశీలించిన శాసనసభ్యులు పాయల్ శంకర్



కూల్చి వేస్తున్న దృశ్యం



కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్


అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ లి న్యూస్ : జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా జైనథ్ మండలం తర్నం వద్దనున్న పాత వంతెను నేషనల్ హైవే అధికారులు ఆదివారం కూల్చివేశారు. 2023 సంవత్సరంలో వర్షాలకు తర్నం వంతెన దెబ్బతిన్నది. అదే స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేయడం కోసం పాత వంతెను బ్లాస్టింగ్ ద్వారా కూల్చివేశారు. ఈ ప్రక్రియను ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్వయంగా పరిశీలించారు. త్వరగా వంతెన పనులు పూర్తిచేసి ప్రజల ఇబ్బందులు దూరం చేస్తామని పేర్కొన్నారు. డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) NH నిర్మల్ సబ్ డివిజన్ అధికారులు. తదితరులు పాల్గొన్నారు

# రజతోత్సవ సభ.. మళ్లీ మోసపూరితానికే



అమృత్ తెలంగాణ ఖానాపూర్ తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ 2001 టిఆర్ఎస్ పేరున ఏర్పడిన ఉద్యమ పార్టీ కాలక్రమణ రాజకీయ పార్టీగా రూపోదించి.. పరిపాలనా అధికారంతో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అణిచివేసిన బీఆర్ఎస్ పార్టీగా మార్చాలని. టిఆర్ఎస్ పార్టీగా ఏర్పడ్డ మూడేళ్ల కాలంలోనే రజతోత్సవ సబాంటు నిర్వహించడం ప్రజలను మళ్లీ మోసపూరితనీకేనని తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ ఆరోపించారు టిఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్పు చేసినప్పుడే రాష్ట్ర ప్రజల ఆత్మ గౌరవాన్ని తుంగలో తొక్కారని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. పదేళ్ల గత ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలను సంక్షేమాన్ని విస్మరించి పార్టీ నాయకుల సంక్షేమానికి కృషి చేసిందన్నారు తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని రాష్ట్ర ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని అన్నారు

# ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించండి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వంటి అంశాలపై ప్రజలు తమ సమస్యలను నివేదించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలని, శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన దరఖాస్తులకు సంబంధించి వివరాలను రిమార్కుల విభాగంలో స్పష్టంగా నమోదు చేయాలని, దరఖాస్తుదారులకు పరిష్కారం గురించి సమాచారం అందించాలన్నారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో జిల్లాలో మారుమూల ప్రాంతాల ప్రజలకు సహాయార్థం ఏర్పాటు చేసిన టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి ఫోన్ కాల్స్ ద్వారా దరఖాస్తులు స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు పంపించి తక్షణమే పరిష్కారం చేపట్టాలని సూచించారు. దరఖాస్తు వివరాలను వాట్సప్ ద్వారా స్వీకరించి, సమస్య నమోదుకు సంబంధించిన రసీదులను దరఖాస్తుదారులకు పంపించారు. ప్రజలు ఇంటినుంచే 91005 77132 నంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలు తెలియజేసి, వాట్సప్ ద్వారా దరఖాస్తులు పంపవచ్చని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కుట్టుమిషన్,మగ్గం వర్క్ ను భైంసా పట్టణంలో ఉచిత శిక్షణ, ఆసక్తిగల మహిళలు వెంటనే సంప్రదించాలి



భైంసా పట్టణంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ అందిస్తున్న దృశ్యం



నిర్మల్ జిల్లా భైంసా ఏప్రిల్ 28 అమృత్ తెలంగాణ భైంసా పట్టణంలో మగ్గం వర్క్ ఉచిత శిక్షణ కావున ఆసక్తి ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మా ప్రత్యేక విజ్ఞప్తి... శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికేట్ కూడా ఇవ్వడం జరుగుతుందిలి.నిరుద్యోగ యువతులు,మహిళలు ఈ సదవకాశాన్ని వినియోగించుకుంటారని మా విజ్ఞప్తి... స్థలం..కాటన్ అసోసియేషన్ బిల్డింగ్ శివాజీ చౌక్ నిర్మల్ రోడ్ భైంసా పూర్తి వివరాలకు 9912267973 సంప్రదించగలరు యం ఆంజనేయులు వ్యవస్థాపకులు మా అమ్మ నాన్న ఫౌండేషన్

# నామినేటెడ్ పదవులు జిల్లాకు ఇవ్వాలి కాంగ్రెస్ సమావేశంలో నాయకుల డిమాండ్

ఆదిలాబాద్, ఏప్రిల్ 28 అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లాకు నామినేటెడ్ పదవుల్లో జిల్లాకు న్యాయం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. సోమవారం ఆదిలాబాద్‌లో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఈ సమావేశానికి టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ హాజరయ్యారు. కాగా.. జిల్లా నాయకులు తమ ఆగ్రహాన్ని వారి ముందు వ్యక్తం చేశారు. నామినేటెడ్ పదవుల్లో అధిష్టానం ఆదిలాబాద్ జిల్లాను గుర్తించడం లేదని కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పదవుల్లో రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లా నాయకులకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తుందన్నారు. జిల్లా డీసీసీ అధ్యక్షుడితోపాటు ఇతర నామినేటెడ్ పదవులు భర్తీ చేసిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. రైతుబంధు, రూ.2 లక్షల రుణమాఫీ విషయంలో గ్రామాల్లో రైతుల నుంచి వ్యతిరేకత ఉందని నాయకులు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని వివిధ సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడానికి ప్రజా ఫిర్యాదుల రోజు నిర్వహణ.

**బాధితుల ఫిర్యాదులను స్వీకరించి, అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు ఇచ్చిన జిల్లా ఎస్పీ.**

**సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహణ.**

**15 ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ.**



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా ప్రజలు మరియు సుదూర ప్రాంతాల వారు జిల్లా కేంద్రంలోని పోలీస్ ముఖ్య కార్యాలయంలో సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారిని సంప్రదించడం జరిగింది. ప్రతి సోమవారం ఆదిలాబాద్ పోలీస్ ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు ముఖ్య అధికారిని కలవడానికి వచ్చిన బాధితుల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వయంగా నేరుగా విని సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడు, సత్వర న్యాయం చేసినప్పుడు పోలీసు వ్యవస్థ పై మరింత నమ్మకం పెరుగుతుందని సూచించారు. ఎలాంటి సందర్భంలోనైనా జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజల సేవలకై అందుబాటులో ఉంటూ విధులను నిర్వర్తిస్తుందని సూచించారు. అందిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భార్యాభర్తల సమస్యలు, పోలీస్ స్టేషన్లో కేసుల పురోగతి, తదితర అంశాలు స్వీకరించబడినవి వాటితో పాటు సివిల్ తగాదాలు తదితర విషయాలలో చట్ట ప్రకారం నడుచుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగం, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేయడం చట్ట వ్యతిరేకం.

**రిమ్స్ కళాశాల నందు విద్యార్థులతో ర్యాగింగ్, డ్రగ్స్, మాదకద్రవ్యాలు, ఈవ్ టీజింగ్ లపై అవగాహన కార్యక్రమం.**

**ఆదిలాబాద్ జిల్లా ను గంజాయి రహిత జిల్లాగా ఏర్పాటుకు కృషి.**

**చదువుతున్న వైద్య విద్యార్థులు ఆదిలాబాద్ కీర్తి ప్రతిష్టలు పెంపొందించాలా ఎదగాలని ఆకాంక్ష.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా నందు ముఖ్యమైన ప్రభుత్వ ఆసుపత్రి రిమ్స్ కళాశాల నందు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వైద్య విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి ఆదిలాబాద్ జిల్లా కీర్తి ప్రతిష్టలను పెంపొందించే విధంగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా వైద్య విద్యార్థులలో ర్యాగింగ్ నిర్వహించడం చట్ట వ్యతిరేకమని, ర్యా గింగ్ చేయడం వల్ల సున్నిత మనస్తత్వం కలవారు దేశంలో ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ర్యాగింగ్ ను ప్రోత్సహించకుండా ఉండాలని తెలిపారు. ర్యాగింగ్ పై ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అదేవిధంగా వైద్య విద్యార్థులు డ్రగ్స్ కు గంజాయి లాంటి పదార్థాలకు అలవాటు కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆధునిక భారతదేశ అభివృద్ధి వైపు పయనించాలంటే మీలాంటి విద్యావంతులు ఎంతగానో దోహదపడతారని గుర్తు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదకద్రవ్యాలను సేవించకుండా వినియోగించకుండా ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా ఈవిటీజింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలకు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా ఆదిలాబాద్ షీ టీం బృందం అందుబాటులో ఉంటూ సరైన సేవలను అందజేస్తుందని హామీ ఇచ్చారు. మహిళలు విద్యార్థినిలు ఎలాంటి అవసరం ఉన్న ఆదిలాబాద్ షీ టీం బృందాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈవిటీజింగ్ పై, ర్యాగింగ్ పై, మాదకద్రవ్యాల బారిన పడి విద్యార్థులు జీవితాలను కోల్పోయిన సంఘటనలు, విద్యార్థులకు గతంలో జరిగిన సంఘటనలను ఉదాహరణలుగా తెలియజేస్తూ చైతన్య పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, రెండో పట్టణ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణాకర రావు, కళాశాల డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, కళాశాల అధ్యాపకులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించండి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి గ్రామ రెవెన్యూ సదస్సులను సమగ్రంగా, సమయానుసారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని మండలాల తహసీల్దార్లతో భూభారతి, రెవెన్యూ సదస్సులు, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ, వరి కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ, త్రాగునీటి సరఫరా తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ పాల్గొని పలు సూచనలు చేసారు. గతంలో నిర్వహించిన సదస్సులు, గుర్తించిన సమస్యల వివరాలను మండలాల వారీగా తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పంచాయితీలో గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించి, భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సదస్సుల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఇప్పటికే అన్ని మండలాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. తహసిల్దార్లంతా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ, టార్పాలిన్స్, గన్ని బ్యాగ్స్ తదితర సౌకర్యాలు ఉండేలా పర్యవేక్షించాలన్నారు. రానున్న రెండు, మూడు రోజుల్లో జిల్లాకు వర్ష సూచన ఉన్నందున, రైతులందరూ తమ ధాన్యాన్ని కాపాడుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని చెరువులను రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా సందర్శించి, చెరువుల ఎఫ్ టిఎల్ హద్దులను గుర్తించాలన్నారు. చెరువులు ఆక్రమణలు జరగకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదేనని స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తగినంత ఇసుకను అందుబాటులో ఉంచాలన్నారు. రెవెన్యూ భూ రికార్డులను స్కాన్ చేసి, డిజిటల్ రూపంలో భద్రపరచాలన్నారు. వేసవి నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలనీ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, భైంసా ఆర్డిఓ కోమల్ రెడ్డి, రెవెన్యూ అధికారులు సవిత, స్వాతి, ఈడిఎం నదీమ్, తదితరులు పాల్గొన్నారు.

# సభతో కాంగ్రెస్‌కు వణుకు ఇంత పెద్దగా ఏర్పాటు చేయడం కేసీఆర్‌కే సాధ్యం



కరీంనగర్ కార్పొరేషన్, ఏప్రిల్ 28:అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ నాయకులకు వణుకు పుట్టిందని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విమర్శించారు. మంత్రులు బెంబేలెత్తిపోయి, గజగజ వణికిపోయి సభ ఫెయిల్ అయ్యిందంటూ తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎల్కతుర్తికి వచ్చి ఉంటే వారికి సభ ఎంత పెద్దగా జరిగిందో తెలిసేదని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ నాయకులు, మంత్రులకు దమ్ముంటే బీఆర్ఎస్ రజతోత్సవ సభలో సగం మందితోనైనా సభ నిర్వహించగలరా..? అని సవాల్ చేశారు. కరీంనగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఆదివారం ఉదయం సభకు స్కూల్ బస్సులు పంపితే రూ.లక్ష జరిమానా విధిస్తామని రవాణాశాఖ నుంచి మెసేజ్‌లు పెట్టించారన్నారు. ప్రభుత్వం బెదిరించినా.. అనేక సంస్థలు బస్సులను పంపించాయన్నారు. ఇంత దుర్మార్గంగా వ్యవహరించిన రవాణాశాఖ మంత్రికి సిగ్గుండాలన్నారు. సభకు వచ్చే వాహనాలను సైతం ఏ కారణం లేకుండానే ఆపివేశారని, ఇంత దుర్మార్గంగా వ్యవహరించడం ఎందుకని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో కూడా సమావేశాలు పెట్టే పరిస్థితి లేదన్నారు. వడ్ల కొనుగోళ్ల విషయంలో మంత్రులు ఎందుకు సమావేశాలు పెట్టడంలేదని నిలదీశారు. బీఆర్ఎస్ సభలో తొలి సీఎం కేసీఆర్ ప్రసంగం పూర్తయ్యేంత వరకు ఒక్కరూ కూడా బయటకు పోలేదంటే తమకు ప్రజలు మద్దతు ఏవిధంగా ఉన్నదో తెలిసిపోతుందన్నారు. దేశ చరిత్రలోనే ఓ ప్రాంతీయ పార్టీ ప్రతిపక్షంలో ఉండి కూడా ఇంత పెద్ద సభ ఏర్పాటు చేయడం కేసీఆర్‌కు మాత్రమే సాధ్యమైందన్నారు. రజతోత్సవ సభకు 95 శాతం యువత, రైతాంగమే వచ్చిందన్నారు. బీఆర్ఎస్‌పై ప్రేమతో తామంతా అండగా ఉన్నామని చెప్పినట్టు సంఘీభావం తెలుపుతూ తరలివచ్చారన్నారు. బీఆర్ఎస్ సభ కాగానే, పీడకల వచ్చినట్లు ఉలిక్కిపడిన మంత్రులు మీడియా ముందకొచ్చి ఇష్టంవచ్చినట్లు కూతలు కూశారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమం అప్పుడు, రాష్ట్రం ఏర్పాటైన అప్పుడు పొంగులేటి వైసీపీలో ఉన్నారని, సీతక్క టీడీపీలో ఉన్నారని గుర్తు చేశారు. వీరికి ఉద్యమంతో గానీ, రాష్ట్ర ఏర్పాటుతో గానీ ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని కాంగ్రెస్ స్వచ్ఛందంగా ఇవ్వలేదని, ఆ పార్టీ మెడలు వంచి తెచ్చుకున్నామని తెలిపారు. కేసీఆర్ చేసిన ఉద్యమంతో రాష్ట్రం ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చిందే తప్పా.. మరొకటి కాదన్నారు. ఇచ్చే వారయితే 60ఏండ్లు ఎందుకు గోస పెట్టించుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ పార్టీకే ఘనత దక్కుతుందన్నారు. తెలంగాణ ప్రజలకు ఎప్పటికి మద్దతుగా ఉండేది బీఆర్ఎస్ మాత్రమేనని చెప్పారు. సభ విజయవంతం కావడంతో మంత్రులు ఉలిక్కిపాటుకు గురవుతున్నారని మండిపడ్డారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దోపిడీని అరికట్టాలని ధర్నా

దస్తూరాబాద్ :అమృత్ తెలంగాణ: దస్తురాబాద్ మండల కేంద్రంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న దోపిడిని అరికట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా నిర్వహించింది . సోమవారం సంఘం నాయకులు మండల కేంద్రంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. రైస్ మిల్లు యజమానులు ఒక్కో సంచికి మూడు కిలోలు తమకు ఇవ్వాలని డిమాండ్ చేయడాన్ని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. రైస్ మిల్లర్స్ చేతివాటాన్ని ప్రదర్శిస్తూ రైతులకు తీవ్ర నష్టం చేస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ధాన్యం తూకం వేసిన తరువాత రైతులందరికీ రసీదులు ఇవ్వాలని, , కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న దోపిడీని అరికట్టే విధంగా రైతులు పోరాడాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులు నష్టపోకుండా చూడాలని, రైతులను దోపిడీ చేస్తున్న రైస్ మిల్లర్స్ పై కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, జాజి మొగ్గ లింబాద్రి, బరిగెల గంగాధర్ , చించోలి రాములు, నన్నకుమార్ , జాజిమొగ్గ ఆశన్న తదితర రైతులు పాల్గొన్నారు.

# నిర్మల్ పట్టణం లో మత్తు పదార్థాలపై ఆకస్మిక తనిఖీలు: జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఐపిఎస్.








అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి గంజాయి మరియు డ్రగ్స్ కోసం విశ్వనాథ్ పేట, శాంతి నగర్ X రోడ్, chain gate సమీపం లో, గోల్డెన్ ఫంక్షన్ హాల్ దగ్గర లో గల పలు పాన్ దుకాణాల్లో తనిఖీలు చేపట్టిన నిర్మల్ పోలీసులుసోమవారం మధ్యానం నిర్మల్ పట్టణం లో గల విశ్వనాథ్ పేట, శాంతి నగర్ X రోడ్, chain gate సమీపం లో, గోల్డెన్ ఫంక్షన్ హాల్ దగ్గర గల పలు పాన్ దుకాణాల్లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ ఆదేశాలతో రాజేష్ మీన ఐపిఎస్ నేతృత్వం లో నాలుగు ప్రత్యేక టీం లు ఏర్పాటు చేసి మత్తు పదార్థాల విక్రయిస్తున్నారనే సమాచారంతో విస్తృత తనిఖీలు చేపట్టటం జరిగింది. కొన్ని చోట్ల OCB పేపర్స్ దొరికాయి, సాధారణంగా వీటిలో గంజాయి తో చుట్టి కాల్చడానికి వాడుతారు, వీరిపైన విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగును. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చాలన్న సంకల్పంతో జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని, జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు, మాదక ద్రవ్యాల రవాణా అరికట్టి దొరికిన వారిపై చట్టపరమైన చర్యలు చేపడుతామని అన్నారు. గంజాయి మరియు డ్రగ్స్ సేవించే మరియు రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. గతంలో ఈ కేసులలో నిందితులుగా ఉన్న వారికి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ తో పాటు, అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు విక్రయించిన, సాగు చేసిన, సేవించిన, రవాణా చేసిన వారి సమాచారం తెలపాలని తెలియజేసారు. ఈ తనిఖీల్లో రాజేష్ మీన ఐపిఎస్ , నిర్మల్ పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఆర్.ఎస్ఐ రవి, ప్రొబేషనరీ ఎస్ఐ జుబీర్, సుప్రియ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కుబీర్ విఠలేశ్వర ఆలయంలో జై హనుమాన్ దీక్ష పరుల యజ్ఞం

**ముఖ్యఅతిథిగా కార్యక్రమంలో పాల్గొన్న ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి..... మాజీ ఎమ్మెల్యేకు చెరువు కట్ట పనులను మరమ్మత్తులు చేయించాలని గ్రామస్తుల విన్నపం............ సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే**



కుబీర్ లో విఠలేశ్వరున్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే జి విట్టల్ రెడ్డి



చెరువు కట్టను వెంటనే మరమ్మత్తులు చేయాలని అధికారులతో చరవాణిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా కుబీర్ ఏప్రిల్ 28 అమృత్ తెలంగాణ కుబీర్ గ్రామస్తులు కుబీర్ గ్రామ ఎల్లమ్మ చెరువు ( దొడర్నా చెరువు ) రెండు సంవత్సరాల క్రితం అధిక వర్షాల వల్ల కట్ట తెగిపోవడం వల్ల ఈ చెరువును మరమ్మత్తులు చేరుకోవడం వల్ల ఇబ్బందులు పడుతున్న రైతులు గంగపుత్రులు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో అక్కడికి వ గ్రామస్తుల కోరిక మేరకు మండుటెండలో కాలి నడకతో చెరువు దగ్గరికి వెళ్లి పరిశీలించడం జరిగింది. అక్కడ గ్రామస్తులతోపాటు గంగపుత్ర సొసైటీ వారు కలిసి చెప్పిన ప్రకారం సుమారు 200 ఎకరాల సంబంధిత రైతులు ఈ చెరువు కింద పంటలు వేసి అధిక లాభాలు పొందే వారిని కానీ కట్ట తెగిపోవడంతో ఉపయోగం లేకుండా పోయిందని మొరపెట్టుకోవడం జరిగింది ఈ చెరువు వల్ల గ్రౌండ్ వాటర్ పుష్కలంగా పెరగడంతో బోర్లు ఉన్నవారు మంచి పంటలు పండించే వారిని అంతేకాకుండా కుబీర్ గ్రామంలో సుమారు 50 గంగపుత్ర కుటుంబాలు ఈ చెరువులో చేపలు పడుతూ ఉంటారు ఈ చెరువు కట్ట తెగిపోవడం వలన అందరికీ నష్టం కలిగింది ఈ చెరువు పనులను వెంటనే ప్రారంభించి ప్రజలకు ఉ పయోగపడేలా కృషి చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ చెరువు మరమ్మత్తుల కొరకు సుమారు 70 లక్షల రూపాయల మరియు హిప్నల్లి చెరువు కొరకు ( తానురు మండలం ) కూడా ఇష్టమేట్స్ ప్రభుత్వంకు పంపడం జరిగిందని త్వరలో మంజూరు కొరకు ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చౌహాన్ శంకర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ దొంతుల రాములు, మాజీ ఏఎంసీ చైర్మన్ సంతోష్, మాజీ సర్పంచులు విజయకుమార్, దేవేందర్ నాయకులు కందూరు సాయినాథ్, రాజన్న, కళ్యాణ్, బంక ఆనంద్,జావీద్,రౌప్,ధర్మ కిరణ్, సాయినాథ్, మారుతీ మరియు గంగపుత్ర సంఘం అధ్యక్షులు శివాజీ మరియు సభ్యులు రైతులు గజ్జు తదితరులు పాల్గొన్నారు

# యూనివర్సల్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 28 :అమృత్ తెలంగాణ: అంతర్జాతీయ సహకార సంవత్సరము-2025 సందర్భంగా సోమవారం మంచిర్యాలలోని యూ నివర్సల్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా సహకార అధికారి మోహన్, బ్యాంకు చైర్మన్ వీ వినయ్‌కుమార్, ఇన్‌చార్జి సీఈవో కేవీఎస్ఎన్ మూర్తి, జిల్లా సహకార అధికారి బీ. మోహన్ పాల్గొని లోను రికవరీ గురించి స భ్యులకు వివరించారు. తమ బ్యాంకు చిన్న.. మధ్య తరగతి కుటుంబాలకు అండగా ఉం టూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందన్నా రు. ఈ సదస్సులో బ్యాంకు డైరెక్టర్లు కే.సుబ్రహ్మణ్యేశ్వర రావు, కృష్ణమూర్తి, ప్రసాదరావు, శ్రీదేవి, రాయలింగు, భాను ప్రకాశ్, బక య్య, రత్నం, సుశీల, విజయలక్ష్మి, ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.




# పిట్ట గోడ ఎక్కిన మస్త్ మస్త్ జవానీ



మరోవైపు అనన్యకు యూత్ లో ఉన్న క్రేజ్ దృష్ట్యా పాపులర్ బ్రాండ్స్ తన వెంట క్యూ కడుతున్నాయి. ఇప్పటికే పలు బ్రాండ్స్ కి అనన్య ప్రచారం చేస్తోంది. అందానికి అందం ప్రతిభతో యువతరం హృదయాలను గెలుచుకున్న బ్యూటీ అనన్య పాండే. బాలీవుడ్ లో నటవారసురాలిగా ఆరంగేట్రం చేసినా ఒక్కో సినిమాతో నటిగా పరిణతి చెందుతూ ఇప్పుడు సౌత్ లోను ఫాలోవర్స్ ని సంపాదించుకుంది. దేవరకొండ సరసన పాన్ ఇండియన్ మూవీ ఫ్లాపైనా కానీ, అనన్యకు క్రేజ్ తగ్గలేదు. సౌత్ నుంచి ఈ బ్యూటీని మరిన్ని ఆఫర్లు వరించనున్నాయి.. కానీ దానికి కొంత సమయం పట్టొచ్చు. మరోవైపు అనన్యకు యూత్ లో ఉన్న క్రేజ్ దృష్ట్యా పాపులర్ బ్రాండ్స్ తన వెంట క్యూ కడుతున్నాయి. ఇప్పటికే పలు బ్రాండ్స్ కి అనన్య ప్రచారం చేస్తోంది. ఏడాది ప్రచారానికి కోటి పైగా అందుకుంటోందని సమాచారం. ఇప్పుడు అలాంటి ఒక బ్రాండ్ ప్రచారంలో భాగంగా పిట్టగోడ ఎక్కి ఫోజులిచ్చింది. టైట్ ట్రాక్ ధరించి పిట్టగోడపై ఈ సన్నజాజి ఇచ్చిన ఫోజ్ ఇప్పుడు ఇంటర్నెట్ లో గుబులు రేపుతోంది. అనన్య ఫ్యాన్స్ ఈ ఫోటోగ్రాఫ్ ని వైరల్ గా షేర్ చేస్తున్నారు. అయ్యేదెప్పుడు బాస్! బ్రింజాల్ ట్రాక్ లో అనన్య ఒంపు సొంపులు ఒక రేంజులో ఎలివేట్ అయ్యాయంటే బోయ్స్ కితాబిచ్చేస్తున్నారు. ఇక కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఇటీవలే విడుదలైన కేసరి చాప్టర్ 2లో అనన్య పాండే నటనకు మంచి పేరొచ్చింది. బ్రిటీషర్ల పాలనలో జలియన్ వాలాబాగ్ దురంతం అనంతరం జరిగిన కోర్ట్ రూమ్ సన్నివేశాల్ని ఈ సినిమాలో అద్భుతంగా చూపించారని ప్రశంసలు కురుస్తున్నాయి. కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ ఈ సినిమాని వీక్షించి ఇప్పుడు రివ్యూ ఇవ్వడం ఆసక్తి ని కలిగిస్తోంది. అక్షయ్ కుమార్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రను పోషించారు.

# థై స్లిట్ గౌనులో నటి -క్లూజివ్ భంగిమ


మంచు కాంపౌండ్ సినిమా మోసగాడులో నటించింది రూహీ సింగ్. బాలీవుడ్ టు టాలీవుడ్ ఈ భామ కాంటాక్ట్స్ ని మెయింటెయిన్ చేస్తోంది. మంచు కాంపౌండ్ సినిమా మోసగాడులో నటించింది రూహీ సింగ్. బాలీవుడ్ టు టాలీవుడ్ ఈ భామ కాంటాక్ట్స్ ని మెయింటెయిన్ చేస్తోంది. కానీ రూహీ మోడలింగ్ లో రాణించినంతగా సినిమాలతో రాణించలేదన్నది వాస్తవం. కింగ్ ఫిషర్ క్యాలెండర్ గర్ల్ గా ఫోటోషూట్లతో పాపులరైన రూహీ, ఆ తర్వాత బాలీవుడ్ లో మాధుర్ భండార్కర్ అటుపై వరస చిత్రాల్లో నటించింది. కానీ ఏవీ ఆశించిన సక్సెస్ ని ఇవ్వలేదు. .అయ్యేదెప్పుడు బాస్! చాలా కాలం తర్వాత టాలీవుడ్ లో మోసగాడు చిత్రంతో అడుగుపెట్టింది. రూహీ ఇప్పటికీ హిందీ, తెలుగు చిత్రాల్లో నటించాలని కలలు కంటోంది. కానీ ఆశించిన అవకాశాలేవీ వరించలేదు. రూహీ వెబ్ సిరీస్ లు, మ్యూజిక్ ఆల్బమ్స్ లోను నటించింది. కానీ ఇటీవల ఈ అవకాశాలు కూడా లేవు. ప్రస్తుతానికి మోడలింగ్ అసైన్ మెంట్స్ తో కాలం నెట్టుకొస్తున్న ఈ బ్యూటీ ఇన్ స్టా అభిమానులకు నిరంతర ట్రీట్ ని కొనసాగిస్తోంది. తాజాగా రూహీ రెడ్ హాలి లుక్ ఇంటర్నెట్‌లో వైరల్ గా మారింది. థై స్లిట్ ఫ్రాక్ లో రూహీ



రకరకాల భంగిమల్లో చెలరేగిపోయింది. తాజా ఫోటోషూట్ లో ఎక్స్ క్లూజివ్ థై స్లిట్ ఎలివేషన్ కి చెందిన ఫోటోగ్రాఫ్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ గా మారింది. అందాల రూహీ ఈ భంగిమలో చాలా హాలి గా, స్పెషల్ గా ఉందంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. రూహీ 2023లో సోషల్ కరెన్సీ అనే వెబ్ సిరీస్ లో నటించింది. ఆ తర్వాత కొత్త ప్రాజెక్ట్ గురించిన ఎలాంటి సమాచారం రాలేదు.

# కథ విన్నప్పుడే ఆ విషయం ఫిక్సయ్యా

అయితే హిట్3 సినిమా మొదటి సీన్ నుంచి వయొలెన్స్ గా ఉండదని, అవసరమైన చోట మాత్రమే ఇందులో యాక్షన్ ఉంటుందని, కెజిఎఫ్ సినిమాలకు హిట్3 సినిమాకు చాలా తేడా ఉందని చెప్పింది. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాలతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ శ్రీనిధి శెట్టి. కెజిఎఫ్1, కెజిఎఫ్2 సినిమాలతో మంచి ఫాలోయింగ్ సంపాదించిన శ్రీనిధి ఇప్పుడు టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన హిట్: ది థర్డ్ కేస్ సినిమాలో శ్రీనిధి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో శ్రీనిధి మీడియాతో మాట్లాడి పలు విషయాలను షేర్ చేసుకుంది. .అయ్యేదెప్పుడు బాస్! కెజిఎఫ్, కెజిఎఫ్2, ఇప్పుడు హిట్3 మూడూ సినిమాలూ హింసతో కూడుకున్నవేనని, కానీ తాను మాత్రం చాలా సాఫ్ట్ అని, వయొలెన్స్ ను తాను వద్దనుకున్నా, వయొలెన్స్ తనను వద్దనుకోవడం లేదని, అయితే హిట్3 సినిమా మొదటి సీన్ నుంచి వయొలెన్స్ గా ఉండదని,



అవసరమైన చోట మాత్రమే ఇందులో యాక్షన్ ఉంటుందని, కెజిఎఫ్ సినిమాలకు హిట్3 సినిమాకు చాలా తేడా ఉందని చెప్పింది. ఈ సినిమా కథ విన్నప్పుడే యాక్షన్ సినిమా అని అర్థమైందని, అప్పుడే ఈ సినిమాకు ఏ సర్టిఫికేట్ వస్తుందని అర్థమైందని, ఈ విషయంలో నానితో ఏ సర్టిఫికేట్ మూవీ చేయడానికి నీకు 16 ఏళ్లు పట్టింది కానీ నేను నాలుగో సినిమాతోనే ఈ ఫీట్ ను సాధించానని చెప్తుంటానని శ్రీనిధి తెలిపింది.




# చీరలో అయేషా అందం..



ఈ స్టిల్ మామూలుగా లేదు ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తోన్న పేరు అయేషా ఖాన్. ఒక్క ఐటెం సాంగ్ తో టాలీవుడ్ లో విపరీతమైన క్రేజ్ ని ఈ బ్యూటీ సొంతం చేసుకుంది. మోడల్ గా, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన అయేషా ఖాన్ హిందీలో ఓ ఆల్బం సాంగ్ లో నటించింది. ముఖచిత్రం మూవీతో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఈ పాత్రకి మంచి గుర్తింపు వచ్చింది. విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీలో ఐటెం సాంగ్ తో ఒక్కసారిగా అయేషా ఖాన్ అందరి కళ్ళు తనవైపు తిరిగేలా చేసుకుంది. ఆ సాంగ్ లో ప్రస్తుతం సోషల్ లో విపరీతంగా ట్రెండింగ్ అవుతోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com